

ఘనంగా తిరుపతి నృత్యోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: శ్రీకృష్ణ నటరాజాలయం ఆధ్వర్యంలో మహతి ఆడిటోరియంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న తిరుపతి నృత్యోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాట్యాచార్య కొండా రవి ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో మహతి ఆడిటోరియంలో 2 రోజులపాటు 2వ భారత్ కల్చరల్ డ్యాన్స్ ఫెస్టివల్ చేపట్టారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో 300 నుండి 400 మంది ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ, విజయవాడ, చిత్తూరు నృత్య కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, చిన్నంగారి రమణ, పూకా విజయకుమార్, రాజశేఖర్‌రెడ్డి, కరకంబాడి సుధాకర్, పోకల అశోక్‌కుమార్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ షేక్ ఫరీద్‌బాబా, భానులను మహారాజ పోషక అవార్డులతో సత్కరించారు.

మట్టి దొంగలకు అడ్డేది?

• యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు • నిద్రావస్థలో అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వరుస తుపానుల వల్ల నదులు, ఏరులు, కాలువల్లో ఆ గట్టు నుంచి ఈ గట్టు వరకు నీటి నిల్వలు ఉన్నాయి. ఫలితంగా అక్రమార్కుల కన్ను ఇసుక నుంచి ఎర్రగుల్ల(గ్రావెల్)పై పడింది. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్న చందాన కొందరు కూటమి నేతలు తమ జేబులు నింపుకునేందుకు అక్రమ వ్యాపారాన్ని గ్రావెల్ తవ్వకాలపై మళ్లించారు. ఈ క్రమంలో తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి, కల్లిపూడి, తంగేళ్లపాలెం ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎర్ర గ్రావెల్ నిక్షేపాలను కొందరు కూటమి నేతలు పగలూ రాత్రీ తేడా లేకుండా తవ్వేస్తున్నారు. జేసీబీలతో తవ్వి భారీ టిప్పర్ల సాయంతో ప్రైవేటు లే-అవుట్లు, పరిశ్రమలు, ప్లాట్ల యజమానులకు

విక్రయిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత నెల 22న తెలుగంగ జేఈ అనిత కళ్లిపూడి వద్దనున్న తెలుగు గంగ కాలువ వెంబడి గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారని రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అయినా అధికారుల్లో ఎలాంటి చలనం లేకుండా పోయింది. దీంతో దొంగలు రెచ్చిపోతూ గ్రావెల్ నిక్షేపాలను కొల్లగొట్టేస్తూ జేబులు నింపేసుకుంటున్నారు. ఇదంతా విజిలెన్స్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగానికి తెలిసినా అధికారపార్టీ నేతలతో మనకెందుకులేనని నిద్ర నటిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎర్ర దొంగలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

గరుడాద్రి నగర్‌లో ఉప విచారణ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుమల: శ్రీవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే సామాన్య భక్తులు తిరుమలలో సులభంగా వసతి పొందేలా చర్యలు చేపట్టినట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. ఆదివారం తిరుమలలోని గరుడాద్రి నగర్ కాటేజ్ వద్ద ఆధునీకరించిన ఉప విచారణ కార్యాలయాన్ని అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తిరుమలలోని అన్ని వసతి గదులు, విశ్రాంతి గృహాలు వద్ద సర్వే నిర్వహించి మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు

ఉప విచారణ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న టిటిడి ఈవో జె శ్యామలరావు

చేపట్టినట్లు చెప్పారు. తిరుమలలోని 42 ఉప విచారణ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ గదుల కేటాయింపు కేంద్రీయ విచారణ కార్యాలయంపై అధిక భారం పడుతుండటంతో గదుల కేటాయింపు ప్రక్రియను వికేంద్రీకరించినట్లు చెప్పారు. ఉప విచారణ కార్యాలయాల వద్ద గదులు పొందడం, ఖాళీ చేయడం సులభతరమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ గౌతమి, సీవీఎస్వో శ్రీధర్, సిఈ సత్య నారాయణ అధికారులు పాల్గొన్నారు.

సామాజిక పురోభివృద్ధికి..

ఉపాధ్యాయులు మూల స్తంభాలు

యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న భారత దేశంలో సామాజిక అభివృద్ధికి ఉపాధ్యాయులే మూల స్తంభాలని, వారి సేవా తత్పరత, నిజాయితీ, విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత నేడు సమాజాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో యూటిఎఫ్ తిరుపతి జిల్లా శాఖ స్వర్ణోత్సవ మహాసభలు ఆ జిల్లా సంఘం అధ్యక్షులు జిజె రాజశేఖర్ అధ్యక్షతన ఆదివారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రిక నేపథ్యం, సామాజిక పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారని, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన గొప్ప గొప్ప విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు ఉపాధ్యాయుల వద్దే చదువుకున్న వారేనని గుర్తు చేశారు. అలాంటి ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న యూటీయఫ్ స్వర్ణోత్సవాలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ఉపాధ్యాయ సమస్యలను తన దృష్టికి తెచ్చారని, వాటిని అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని 16 వేల ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేయడానికి చర్యలు తీసుకున్నారన్నారు. ప్రారంభోపన్యాసం చేసిన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యావ్యవస్థ చిన్నాభిన్న మయ్యే పరిస్థితి వచ్చిందని, గత కొంత కాలం నుండి ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు తగ్గుతోందని, అనేక పాఠశాలలు మూతపడ్డాయని, వేలాది పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలే ఇందుకు కారణమని ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక స్పృహ కలిగిన యుటిఎఫ్ కార్యకర్తలు ప్రభుత్వ విధానాలను ఎండ కట్టాలని, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా విద్యా శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ వి శేఖర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యం సాధించడానికి విద్యావ్యవస్థలో వస్తున్న ఆధునిక

యుటిఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థుకు అనుగుణంగా బోధించాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధికి వెన్నుదన్నుగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సి అమలుకు ప్రభుత్వం చొరవచూపాలని, ఇప్పటివరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 32 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సిపిఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. పాఠశాల విద్యా వ్యవస్థలో బోధనకు ఆటంకం కలిగిస్తున్న అనవసర యాప్ లను రద్దు చేసి, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు. అంతకు ముందు తిరుపతి బస్టాండు అంబేద్కర్ సర్కిల్ నుంచి యుటిఎఫ్ ర్యాలీ ప్రారంభమై గ్రూప్ థియేటర్ మీదుగా అక్కడి నుంచి గంగమ్మ గుడి కార్యాలయం మీదుగా కచ్చెపి ఆడిటోరియంకి చేరుకుంది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ ఎస్ నాయుడు, నవకోటేశ్వరరావు, జీవిరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మణికంఠం, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జనవిజ్ఞాన వేదిక నాయకులు బిర్లా నాయుడు, టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు మల్లారపు నాగార్జున, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శిలు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, వివిధ మండలాలు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం

సదస్సులో పాల్గొన్న ఎస్‌వియూ ఇన్‌ఛార్జి విసి అప్పారావు, అతిథులు

అత్యుత్తమ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

- ఎస్‌వియూ వీసీ అప్పారావు

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రపంచంలో అత్యుత్తమ గణిత మేధావులలో ప్రఖ్యాతమైన, ప్రసిద్ధిగాంచిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని ఎస్‌వియూ ఇన్‌ఛార్జి విసి ఆచార్య సిహెచ్ అప్పారావు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతిణఌ పురస్కరించుకుని వర్సిటీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్వీయూలోని గణిత విభాగం ఆధ్వర్యంలో "గణిత శాస్త్రమూ, దాని అనువర్తనాలు-2024" అనే అంశం పై రెండు రోజుల జాతీయ సదస్సును గణిత శాస్త్ర సమావేశం మందిరంలో ఆదివారం ప్రారంభించారు. సదస్సును ఉద్దేశించి విసీ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర అభివృద్ధి కి చేసిన సేవలు నిరుపమానం అనీ, వర్సిటీ ప్రారంభంలో ఏర్పాటైన 6 విభాగాల్లో గణిత శాస్త్ర విభాగం ఒకటనీ, అదీ 70 సంవత్సరాలు పూర్తి చేసుకుందనీ గుర్తు చేసుకున్నారు. మరో ముఖ్య అతిథి రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత అభివృద్ధి కి చేసిన సేవలు, ఆయన పరిశోధన ఫలితాలను వివరించి, విద్యార్థులు ఆయనను స్ఫూర్తి గా తీసుకుని ఉన్నత స్థాయి కి చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటీకి చెందిన ప్రొఫెసర్ జీ.రాధకృష్ణమాచార్య, ప్రొఫెసర్ డి భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు ఏ సుధాకరయ్య, వి సుగుణమ్మ, డి భారతి, రాజేష్ యాదవ్, వాసుదేవ రెడ్డి, విశ్రాంత ఆచార్యులు విజయకుమార్ వర్మ, శ్రీనాథ్, విశ్వనాథ రెడ్డి, వివిధ యూనివర్శిటీల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివుని సేవలో సుప్రీంకోర్టు జడ్జి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సుప్రీంకోర్టు జడ్జి జేకే మహేశ్వరి ఆదివారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి చేశారు. ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు పలకగా, డిప్యూటీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి శేష వస్త్రంతో సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు.

అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి బిజెపి అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని, దేశ ప్రజలకు ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని కెవిపిఎస్, సిఐటియు, డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, పిఎన్ఎమ్, ప్రజాసంఘాల నాయకులు డిమాండు చేశారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన రౌండు టేబుల్ సమావేశానికి సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వక్తలు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు నగేష్, దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు చిన్నం కాలయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రహ్మణ్యం డిఎంసి భాస్కర్ లు ప్రసంగించారు. జాతీయ జెండా ను ఆవిష్కరించుకోవడం అరిష్టం అని గతంలో చెప్పిన బిజెపి నేడు దేశభక్తి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రధానమంత్రి మోడీ ప్రమాణం చేసి ఈ రాజ్యాంగం ద్వారానే తాను ప్రధానమంత్రి అయ్యానని సగర్వంగా చెప్పుకుంటున్న ప్రధానం పార్లమెంటు వేదికగా అంబేద్కర్ ను హోం మంత్రి అమిత్ షా అవమానిస్తూ మాట్లాడితే కంట్రోల్ చేయకపోగా తప్పు అని ఒక మాట కూడా అనకపోగా ఎనిమిది సార్లు సమర్థిస్తూ ఎక్స్ లో ట్వీట్లు చేయడం అంటే ఈ మాటలను చెప్పకనే తాను కూడా సమర్థిస్తున్నానని ప్రధానమంత్రి కూడా చెప్పినట్లైందన్నారు. బిజెపి , ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విహెచ్‌పి సంస్థలకు మతోన్మాదం తలకెక్కి భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ని సమూలంగా పక్కనపెట్టి ఆ స్థానంలో మనస్మృతిని ప్రజలకు పరిచయం చేయాలని బిజెపి కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే అమిత్ షా ఈ మాటలు మాట్లాడుతున్నాడన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదంతో జమిలి ఎన్నికలు తీసుకురావడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, జమిలి ఎన్నికలు తీసుకురావడం వల్ల రాష్ట్రాల హక్కులు వాటి మూలాలు దెబ్బతింటాయని దీని కోసం అన్ని రకాలుగా ఈడీలను ఉసిగొల్పుడం ఎవరు నోరు తెరిస్తే వారిని గొంతు అణిచివేసే కార్యక్రమం చేస్తున్నారన్నారు. అమిత్

రౌండు టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

షా మాట్లాడిన మాటలు తప్పు అని ఆంధ్రలో అధికారంలో ఉన్న టిడిపి కాని, ప్రతిపక్ష వైసీపీకాని, జనసేన మాట్లాడడం లేదంటే వారికి ఏ మాత్రం రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. వెంటనే అమిత్ షాపు మంత్రి పదవి నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రహ్మణ్యం, బుజ్జి, చిన్న, నరేంద్ర, జయంతి, రాజు, సాయిదీప్తి, గంగులప్ప, బాలాజీ , తంజావూరు మురళి, రవి, అక్బర్, అశోక్, ముకేష్ పాల్గొన్నారు.

రేణిగుంట: బి.ఆర్ అంబేద్కర్‌ని పార్లమెంటు సాక్షిగా అవమానించిన అమిత్ షా కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉండే అర్హత లేదని, బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే అమిత్ షాను మంత్రి వర్గం నుండి తొలగించాలని కోరుతూ రేణిగుంట సిపిఎం కార్యాలయంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సమావేశంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కె హరినాథ్ మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలు తన పదవికి అర్హత లేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు జయరాం, సుబ్రహ్మణ్యం మాట్లాడుత అంబేద్కర్‌ను విమర్శించడం అమిత్‌షాకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం , జయరాం , శ్రీనివాసులు , అర్జునయ్య , జయచంద్ర రాజేంద్రప్రసాద్, గోవిందస్వామి, చంగల్ రాయులు, ఆశా స్వచ్ఛంద సంస్థ నేత జూలియన్ రాజు, కెవిపిఎస్ మండల కార్యదర్శి సెల్వరాజ్, సిపిఎం రేణిగుంట - ఏర్పేడు మండలాల ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కమిటీ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఐజయ్య, ఆవాజ్ సంఘం మండల అధ్యక్షుడు దిలీప్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజన్, సిపిఎం నాయకులు వెంకటరమణ, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం మండల కార్యదర్శి ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షులు మునిస్వామి పాల్గొన్నారు.

రేణిగుంట రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొన్న అఖిల పక్ష నాయకులు

ఎర్రచందనం కేసు నిందితుడిపై పీడీ యాక్ట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుడు పై పీడీ యాక్ట్ అమలు చేస్తున్నామని, ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారికైనా కఠిన శిక్షలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జి సుబ్బరాయుడు హెచ్చరించారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో వైయస్సార్ కడప జిల్లాకు చెందిన షేక్ చంపతీ జాకీర్ 8 సార్లు నిందితులుగా నిరూపణకు గురయ్యారన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో బలమైన సాక్షాధారులను సేకరించి నిందితులకు కఠిన శిక్ష పడేలా కార్యచరణ రూపొందించామన్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జి సుబ్బరాయుడు సిఫార్సు మేరకు కడప కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పీడీ యాక్ట్ అమలకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఉత్తర్వుల అమలులో భాగంగా కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. ఇప్పటికే ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో కొంత మంది ఐదేళ్ల కారాగార శిక్షలకు గురై జైలు జీవితం గడుపుతున్నారని, అరుదైన ఎర్రచందనం వృక్ష సంపదను కాపాడటానికి ఎంతటి వారిపైనైనా ఉక్కు పాదం మోపుతామని తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు హెచ్చరించారు.

విజయరాజుకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కామర్స్ విభాగ పరిశోధక విద్యార్థి రాచుగాళ్ల విజయరాజు యాదవ్ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'పర్ఫార్మెన్స్ ఎవల్యూషన్ ఆఫ్ సెలెక్ట్ నిఫ్టీ - 50 కంపెనీస్' అంశంపై ప్రొఫెసర్ ఎం వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠంకు చెందిన విజయరాజు ప్రస్తుతం హైదరాబాదులో చార్టెడ్ అకౌంట్ గా పనిచేస్తున్నారు. వీరి తండ్రి రాచుగాళ్ల పెంచలయ్య హెడ్మాస్టర్ గా పనిచేశారు. తల్లి నారాయణమ్మ. తన పరిశోధనా కాలంలో విజయ రాజు యాదవ్, పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. వీరు రూపొందించిన ఆరు పరిశోధనా వ్యాసాలు ప్రముఖ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్వీయూ కామర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి, ఇతర అధ్యాపకులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

రోడ్లపైనే మురుగు నీరు

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలం లోని జంగాలపల్లి గ్రామంలో దళితవాడలో మురుగు కాలువ పూడ్చి వేయడంతో రోడ్డుపైనే నీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ మురుగు నీరు రోడ్లపైకి రావడం వల్ల పాచి పట్టి, దోమల చేరి ఇబ్బందికరంగా ఉందని పంచాయతీ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆల్ ఇండియా ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా లక్ష్మీపతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఏపీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న ఎన్ లక్ష్మీపతి ఆల్ ఇండియా ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం న్యూఢిల్లీ ఆర్.కె.పురం సెక్టార్ 9 లోని వనవిజ్ఞాన భవన్లో దేశంలోని 22 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, మూడు యూనియన్ టెరిటరీల నుంచి ప్రతినిధులు అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో జాతీయ జాయింట్ కార్యదర్శిగా పరమేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని లక్ష్మీపతి తెలిపారు. ఈ సర్వసభ సమావేశంలో దేశవ్యాప్తంగా అటవీ శాఖకు చెందిన అధికారులు వివిధ రాష్ట్రాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఒకే దేశం ఒకే రకమైన విధులు అయినా వేతనాల్లో, ఉద్యోగోన్నతులలో, యూనిఫామ్ రంగు ఇలా అనేక వ్యత్యాసాలు

ఆల్ ఇండియా ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

ఉన్నాయన్నారు. ఒకే దేశం, ఒకే పని, ఒకే వేతనం, ఒకే యూనిఫామ్ అనే నినాదంతో ప్రభుత్వాలకు సమస్యలను విన్నవించనున్నామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్లను పలు రాష్ట్రాల ప్రతినిధులు అభినందించారు.

ఎస్వీయూలో క్షుద్ర పూజలా?

భయాందోళనలో వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు

ప్రజాశక్తి -క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థుల వసతి భవనాలు, సిబ్బంది నివాస ప్రాంతాల సమీపంలో కొంతమంది బయట వ్యక్తులు వచ్చి క్షుద్ర పూజలు చేస్తున్నారని విద్యార్థులు, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్షుద్ర పూజలలో పసువు, కుంకుమ, పూలు, కోడిని కోసి నడిరోడ్డున పడేయడంతో క్యాంపస్ లో విద్యార్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో భద్రతా సిబ్బంది కొరతతో బయట వ్యక్తులు క్యాంపస్ లో ఇలాంటి అనైతిక, అసాంఘిక కార్యక్రమాలు చేస్తుండటం దారుణమని విద్యార్థులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్యాంపస్ పరిసరాల్లో నివసించే విద్యార్థులు, పరిశోధకులు, సిబ్బందికి ఎటువంటి భద్రత లేదని వారు వాపోతున్నారు. ఇలాంటి క్షుద్ర పూజల వల్ల విద్యార్థులు

భయాందోళనకు గురవుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆలోచించి వర్సిటీ విద్యార్థులకు, సిబ్బందికి కట్టుదిట్టమైన భద్రత సిబ్బందిని పెంచి భద్రత ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

• ప్రతి కుటుంబానికి ఓ మహిళా పారిశ్రామికవేత్త లక్ష్యం • డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు కొత్త పథకాలను, రుణ సదుపాయాలను అందించడానికి ముందుకొచ్చిందని, ఈ రుణాలను పొంది సభ్యులు వారి ఆలోచనలను అమలు చేసి ఆర్థికాభివృద్ధిని సాధించడానికి తగిన ప్రోత్సహకాన్ని అందిస్తోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్డీఏ) ప్రాజెక్టు అధికారి శోభన్ బాబు తెలిపారు. నూతన ఆలోచనలు కలిగిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు వారెంచుకున్న రంగాలకు సంబంధించి తగిన తర్ఫీదును అందించడానికి తగిన ప్రాధాన్యత అవగాహన తరగతులను నిర్వహిస్తున్నామని, వీటి ద్వారా కుటుంబంలో మహిళ ఆర్థికంగా ఎదిగి స్ఫూర్తి దాయకంగా తయారు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలో పర్యటనలు చేస్తున్నామని పీడీ శోభన్ బాబు అన్నారు. నూతన పథకాలు, సామాజికవర్గ రుణసదుపాయాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల వర్తింపు అంశాలపై డిఆర్డిఏ పీడీతో ప్రజాశక్తి నిర్వహించిన ఇంటర్వ్యూలో పలు అంశాలను వివరించారు.

ప్రజాశక్తి: ముఖ్యమంత్రి స్వయం సహాయక సంఘాల వారికి కల్పించనున్న నూతన పథకాలు ఏవి?

డీఆర్‌డీఏ పీడీ: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అన్ని రంగాలలో తగిన తర్ఫీదును అందించాలనే లక్ష్యంతో నూతన ఆలోచన చేశారు. కొత్తగా సంఘాల సభ్యులు డ్రోన్ దీదీలుగా ఎదగాలని ప్రణాళిక తయారు చేశారు. దీనికి సంబంధించి సంఘాల్లో ఉన్న సభ్యుల్లో చదువుకొని ఉన్న వారు, ఔత్సాహం చూపే వారిని ఎంపిక చేసి వారికి తగిన అవగాహన, రుణ సదుపాయాలను కల్పించనున్నాం. దీని ద్వారా ఆధునాతన టెక్నాలజీ వైపున కూడా మహిళలను నడిపించవచ్చు. ఈ మేరకు కలెక్టర్ వెంకటేశ్వర్ డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు స్వయంగా హాజరై పథక వివరాలను వివరించారు.

ప్రజాశక్తి: సంఘాల్లో రుణ సదుపాయాలు, నూతనంగా తీసుకొచ్చిన మార్పులు ఏవి?

డీఆర్‌డీఏ పీడీ: స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి.. అలా చెల్లిస్తే ఆ సంఘాలను పురోగతి జాబితాలో తీసుకుని వారి వృద్ధిని నమోదు చేస్తాం. సంఘం నుండి సభ్యులు తీసుకున్న రుణాల చెల్లింపులో ఏదైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటాం. సంఘం వృద్ధిని బ్యాంకర్లు నేరుగా పర్యవేక్షించి వారికి రుణ పరిమితి పెంచే విధంగా డిజిటల్ సహకారం అందింస్తాం.. దీని ద్వారా పారదర్శకత పెరుగుతుంది. ఇది మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం.

ప్రజాశక్తి: కేంద్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల వారికి అందించే కొత్త పథకాలు ఏవి?

డీఆర్‌డీఏ పీడీ: కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని కొత్తగా తీసుకొచ్చారు. దీని ద్వారా సంఘాల సభ్యులు వారి మిద్దెపై సౌర విద్యుత్ ఉత్పత్తి పరికరాలను అమర్చుకోనడానికి తగిన రుణ సదుపాయం సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వమే అందించనుంది. దీని గురించి కూడా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో సంఘాల సభ్యులకు వివరిస్తున్నాం. ఎన్ఆర్ఆడిపి-ఏపి, ఏపిఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు అవుతోంది. దీని ద్వారా

ఇంటర్వ్యూ

సంఘం సభ్యురాలు ఎవరైతే వారి మిద్దెపై సౌర విద్యుత్ ఉత్పత్తికి పరికరాలను అమర్చుకుని, నెట్ మీటర్ ఏర్పాటు చేసుకుంటారో 3 కిలో వాట్లకు కలిపి 78 వేల రూపాయలు రుణం అందించనున్నారు. సంఘం సభ్యురాలు వినియోగానికి పోను మిగిలిన విద్యుత్‌ను విద్యుత్ గ్రిడ్ కోనుగోలు చేస్తుంది. ఎంత విద్యుత్ ఇంటికి వినియోగించారు? ఎంత మిగులు గ్రిడ్ అందించారు? అన్న విషయాలను నెట్ మీటర్ ద్వారా పరిశీలించి సౌర విద్యుత్ పరికరాల నిర్వహణ పోను వచ్చిన మీటర్లకు నగదును సంఘం సభ్యురాలికి అందిస్తారు.

ప్రజాశక్తి: చేతి వృత్తుల అమ్మకాలకు ఇస్తున్న ప్రోత్సాహకాలు ఏవి?

డీఆర్‌డీఏ పీడీ: స్వయం సహాయక సంఘాల సభ్యుల తయారు చేసిన చేతి వృత్తులకు, గృహోపకరణాలకు డ్వాక్రా బజార్ల ద్వారానే కాకుండా ఈ- కామర్స్ ద్వారా కూడా మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తున్నాం. ఇప్పటికి 1766 వస్తువులను ఈ- కామర్స్ ద్వారా అమ్మకాలు చేయడానికి అవకాశం కల్పించాం.

మధుమేహంపై అవగాహనా సదస్సు
వాకర్లకు ఉచిత రక్త పరీక్షలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి కరకంబాడీ రోడ్డు వినాయకసాగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస ఆధ్వర్యంలో వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో అస్టర్ నారాయణాద్రి హాస్పిటల్స్ వారు మధుమేహంపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించి ఉచిత రక్తపరీక్షలు నిర్వహించి, సుమారు 200 మందికి వెయ్యి రూపాయలు విలువ చేసే టెస్టులు నిర్వహించారు. నారాయణాద్రి హాస్పిటల్స్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సాయిరాం తేజ్ వాకర్స్ సందేహాలను నివృత్తి చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా వాకర్స్ కు ఉచిత రక్తపరీక్షలు, అవగాహన సదస్సులను నిర్వహించడం ఆనందంగా ఉందని, అస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. తరువాత అస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సాయిరాం తేజ్ మాట్లాడుతూ జీవనశైలిలో ప్రతి ఒక్కరూ రెండు నెలలకొకసారి మధుమేహ పరీక్షలు చేసుకోవాలని క్రమం తప్పకుండా నడకను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, కార్యదర్శి వి జగన్నాథం, బాసికర్ల రఘు, శాంతి, వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలాజీ నాయుడు, కార్యదర్శి శివారెడ్డి, కోశాధికారి సాయి కృష్ణంరాజు, నరసింహయ్య ,రామస్వామి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

యూనియన్ సభ్యులను ఎన్నుకుంటున్న బిల్డింగ్ వర్కర్స్

ప్రజాశక్తి -నారాయణవనం: నారాయణవనం మండలం పాలమంగళం లో సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు మునిరాజు తెలిపారు. ఆదివారం పాలమంగళంలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశానికి ముని శంకర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెవిబి పురం, నారాయణవనం, పిచ్చాటూరు మండలాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ కు సమగ్ర చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పాలమంగళం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు ఆర్ మునిశంకర్, అధ్యక్షులుగా వేలాయుధం, కార్యదర్శిగా ఆరుముగం, కోశాధికారిగా మునిరత్నం, కమిటీ సభ్యులుగా వల్ల దొరై, సుబ్రహ్మణ్యం, నారాయణ, రవి, వరదయ్య ,రామదంద్ర, మునేంద్ర, లు కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు నాగరాజు తెలిపారు.

రేణిగుంట విమానాశ్రయానికి చేరిన మంత్రి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుమల, తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి కి శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, గృహ నిర్మాణ శాఖ డిఈ శ్రీరాములు ప్రభృతులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తిరుమలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. మంత్రి రేపు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

అరణియార్ ఆధునీకరణకు కృషి
ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం

ప్రజాశక్తి - పిచ్చా టూరు: జిల్లాలో అతిపెద్ద మధ్యతరహా ప్రాజెక్టు అయిన పిచ్చాటూరు అరణియార్ ఆయకట్టు సంఘం చైర్మన్ గా రవి రెడ్డి ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం ని ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయకట్టు సంఘం ఘనంగా సన్మానించింది. ఆదివారం నారాయణవనంలోని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వగృహం వద్దకు కొత్తగా ఎన్నికైన అరణియార్ ఆయకట్టు చైర్మన్ రవి రెడ్డి, ఈ మండలానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డిలతో కలిసి ఆయకట్టు సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు, నాయకులు చేరుకున్నారు. శనివారం సాయంత్రం ఉత్కంఠంగా సాగిన ఎన్నికల్లో అరణియార్ ప్రాజెక్టు చైర్మన్‌గా రవి రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ కృష్ణలు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి సమక్షంలో ఆయకట్టు సంఘం కార్యవర్గం ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ని శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఆదిమూలం భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, రైతులు టిడిపి నాయకులు వాసు రెడ్డి, వడ్డు రాజు, జయచంద్ర నాయుడు, బుజ్జి నాయుడు, శ్రీనివాసన్, చిన్నా, బలరాం రెడ్డి, ఢిల్లీ బాబు ఆయకట్టుదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కామి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఆయన ఎంపికను ధ్రువీకరిస్తూ ఆదివారం నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు బీజేం రెడ్డి నియామక పత్రాన్ని అందించారు. మానవ హక్కుల పరిరక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సమస్యలపై ముందు ఉండి పరిష్కరిస్తానని కామి వెంకటేశ్వర్లు అన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో స్థానిక వాకర్స్ అసోసియేషన్ పుత్తూరు చాప్టర్-260 నూతన కార్యవర్గం-2025 ఎన్నిక పుత్తూరు వాకర్స్ భవనంలో ఆదివారం ఏకగ్రీవంగా నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె శ్రీనివాసులు రెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఎలెక్ట్ డాక్టర్ పిరవి రాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-302 గవర్నర్ ఎలెక్ట్ ఆర్. మాధవ నాయుడు, వాకర్స్ సభ్యులు అందరూ హాజరై వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గంధ మహోత్సవంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని గేటు పుత్తూరు జెండామాను నాగూరు ఖాదర్ వలీ గంధ మహోత్సవ అన్నదాన కార్యక్రమంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నబీ మస్తాన్, ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి జీవ రత్నం నాయుడు, ఎస్ ఎస్ ధనపాల్, బాబు నాయుడు, బీ ఆర్ యుగంధర్, కేశవ ఆచారి, డిజి ధనపాల్, కేశవ, అశోక్, మస్తాన్ మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, కరీం భాయ్, సంస్క, ,సాయి, హరి, సోము, యుగులులు,జబీర్ ,సలీమ్, అమీర్ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణి మిట్ట గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ కండేటి కార్తీక్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్ వారు ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వరుసగా వచ్చిన తుపాను నేపథ్యంలో, వాతావరణ ప్రభావం వల్ల పంచాయతీ ప్రజలు ఎక్కువ విష జ్వరాలు, జలుబు, దగ్గు తో ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న టిడిపి నాయకులు కండేటి కార్తీక్ నాయుడు ఎంజిఎం హాస్పిటల్ వారిని సంప్రదించి మెడికల్ క్యాంపును నిర్వహించాలని కోరారు. దీంతో ఎంజిఎం హాస్పిటల్ వారు సహకరించి కారణి మిట్ట గ్రామంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ దినేష్ ఆర్థో ఫిజీషియన్, డాక్టర్ ఉమామహేశ్వరరావు పీడియాట్రీషియన్, డాక్టర్ శరవనన్ జనరల్ సర్జన్, మధు మేనేజర్, రవిచంద్ర, వారి సిబ్బందితో స్థానికుల ఆరోగ్య సమస్యలను వివరంగా తెలుసుకొని వారికి కావాల్సిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీఎస్ విశ్వనాధ నాయుడు , ఎక్స్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, స్థానిక టిడిపి నాయకులు మునికృష్ణమ నాయుడు, కుమార్, భాస్కర్, వెంకటయ్య, వీరాస్వామి, వందయ్య, రమణయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన అష్టలక్ష్మి ఉత్సవాలు

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని సి రామాపురం వద్ద ఉన్న శ్రీ సిద్ధేశ్వర తీర్థం (బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమం)లో నిర్వహిస్తున్న అష్టలక్ష్మి ఉత్సవాలలో కేంద్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఆశ్రమానికి చేరుకున్న కేంద్ర న్యాయ , పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ కి ఆశ్రమ నిర్వాహకులు, అర్చకులు, రెవెన్యూ తహశీల్దార్ కే వెంకటరమణ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రార్థన మందిరంలో నిర్వహిస్తున్న అష్టలక్ష్మి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు అష్టలక్ష్మి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్న ప్రసాదాలను అందించారు.

జనసేన కార్యకర్త ఆత్మహత్య బాధాకరం
- జనసేన ఇన్‌చార్జి వినుత కోట

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని రావిళ్లవారి కండ్రిగ జనసేన నాయకుడు, క్రియా వాలంటీర్ సభ్యుడు ఇంగోలు లోకనాధం ఆత్మహత్య బాధాకరమని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి వినుత కోట పేర్కొన్నారు. లోకనాథం భౌతిక కాయానికి ఆదివారం ఆమె నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన క్రియలకు 10 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించి పార్టీ అండగా ఉంటుందని తెలిపి కుమారుడి చదువు బాధ్యత చూసుకుంటామని భరోసా ఇచ్చారు.

11వ రోజుకు ఎస్‌డబ్ల్యూఎఫ్ రిలే దీక్షలు
- డిఎం వైఖరిపై సమగ్ర విచారణ చేపట్టాలి
- రీజనల్ అధ్యక్షులు డి మల్లికార్జున డిమాండ్

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కండక్టర్, డ్రైవర్లు, అక్రమ సస్పెన్షన్‌లను రద్దు చేయాలని కోరుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు ఏపిఎస్‌ఆర్టీసీ గూడూరు డిపో ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో జె సుబ్రహ్మణ్యం ఏడిసి, డి ప్రభాకర్ రావు, డి శ్రీనివాసులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు డి మల్లికార్జున మాట్లాడుతూ ఉన్నతాధికారులు సమస్య పరిష్కారం పట్ల అలసత్వం వహించడం సరికాదని, డిపో మేనేజర్ వైఖరిపై సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలు కనుగొని తగు చర్యలు తీసుకొని కండక్టర్, డ్రైవర్లను, సస్పెన్షన్ లను రద్దుచేసి వెంటనే విధులలో తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు కెవిస్ వాసులు, సి.హెచ్.రాము, ఎన్‌ఎస్‌వి కృష్ణ, ఎం రఘు, పి రమణయ్య, జె వినీల, పి కిరణ్, కె సుబ్రహ్మణ్యం, కె కృష్ణయ్య, సిఐటియు నాయకులు జోగి శివకుమార్, పి శ్రీనివాసులు, యస్ సురేష్, గుర్రం రమణయ్య పాల్గొన్నారు.

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : భారతదేశ కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేసిన గణితమేధావి శ్రీనివాస రామానుజన్ అని ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి అన్నారు. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ గణితశాస్త్రం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, మానవ జీవితంలోని అనేక సమస్యలకు గణితశాస్త్రం పరిష్కారం చూపుతోందని అన్నారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను గణిత శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ పి గాయత్రి తెలిపారు. అనంతరం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పమాల వేసిన నివాళులు అర్పించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సభలో గణిత విభాగ అధ్యక్షులు డాక్టర్ పి గాయత్రి, డాక్టర్ సి నరసింహారెడ్డి డాక్టర్ వసంత్, కే యం శివ, డాక్టర్ తిరుమలయ్య, డాక్టర్ ఎస్. షర్మిల, డాక్టర్ వెంకట కృష్ణయ్య, సావిత్రి, డాక్టర్ జి సురేష్ బాబు, డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి మ్యాథ్స్ డే సందర్భంగా శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మ్యాథ్స్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులకు గణితం పట్ల ఆసక్తి కలిగించడం, పదకోశాలను వైపు ప్రోత్సా హించడమే లక్ష్యంగా శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం మ్యాథ్స్ ఎక్స్‌పో నిర్వహించడం అభినందనీయమని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ మ్యాథ్స్ హెచ్.వో.డి డాక్టర్ కళ్యాణ్ కుమార్ కొనియాడారు. అనంతరం మ్యాథ్స్ సీనియర్ ఉపాధ్యాయులు గురునాథ్ , సాయి సురేష్ బాబు, కోదండరామ్ ను మ్యాథ్స్ డే సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు 100 పైగా గణిత నమూనాలు ప్రదర్శించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు రఫీ, ధన శ్రీ, అకడమిక్ అడ్వైజర్ శ్రీహరిబాబు, స్పోర్ట్స్ స్కిల్ ట్రైనర్ సోనియా,ఉపాధ్యాయులు మస్తాన్బీ, సుప్రజ, హారిత,యామిని,సుప్రియ, వీర రాఘవయ్య ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

సమస్యల పరిష్కారం కోసమే సభలు: డిఈ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో వున్న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే కమిటీ సభలు నిర్వహిస్తున్నట్లు డి ఈ దేవ ఆశీర్వాదం, ఎఈ శంకరయ్యలు తెలిపారు. ఈ నెల 23,24 తేదీల్లో ఆయా సబ్ స్టేషన్ ల పరిధిలో సబ్ స్టేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలు చర్చించి పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇల్లు కూల్చేశారు
- న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎన్నో ఏళ్లుగా ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తుండే ద్వారా తెల్లవారుజామున పోలీసులతో వచ్చి రెవెన్యూ అధికారులు తమ ఇల్లును కూల్చి వేశారని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ వినాయక నగర్‌కు చెందిన మునస్వామి విజ్ఞప్తి చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో బాధితులతో కలిసి ఆయన మాట్లాడుతూ 1971లో దళితులకు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఏక్ సాల్ లీజ్ ద్వారా భూమిని కేటాయించారని, అనాటి నుండి నేటి వరకు భూమిని సాగు చేసుకుంటూ అదే భూమిలో ఇల్లును కొన్నామన్నారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ అవిలాల గ్రామ రెవెన్యూ లెక్క దాఖలాలో సర్వేనెంబర్ 513/16 ఎకరా స్థలం, 513/19లో ఎకరా 40 సెంట్ల స్థలంకు 1976లో ప్రభుత్వం డి నమూనా పట్టాలను మంజూరు చేసిందన్నారు. ప్రతి ఏడు భూమిని సాగు చేసుకుంటూ, రెన్యువల్ చేసుకుంటున్నామని తెలిపారు. కుటుంబంతో కలిసి నివసిస్తున్న సమయంలో ఒకసారిగా బయటకు లాగి, ఫోన్లను లాక్కుని గ్రామస్తులను వ్యవహరిస్తూ తాము నిర్మించుకున్న ఇళ్లను నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే స్థానిక అనుభవంలో ఉన్న భూమిని ఆక్రమించుకోవడానికి కొంత మంది కుట్ర పన్నారని, ఇందుకోసమే తమ ఇళ్లను కూల్చి వేశారని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో భూ బాధితులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు అన్యాయం
- మామిడి, టేకు, టెంకాయ చెట్లు ధ్వంసం
- రూ.50 లక్షల ఆస్తి నష్టం
- సర్పంచ్ భూపాల్ ఆవేదన

ధ్వంసమైన ఫెన్సింగ్

ధ్వంసమైన మామిడి తోటను, కంచెను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

నరికివేతకు గురైన మామిడి చెట్టు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: తనపై కొందరు కక్ష సాధింపుతో తనకు చెందిన మామిడి చెట్లు, టేకు, టెంకాయ చెట్లను ధ్వంసం చేశారని, సుమారు 50 లక్షల రూపాయలు మేర ఆస్తి నష్టం వాటిల్లిందని దీనిపై అధికార పక్షం స్పందించక పోవడం అన్యాయమని మాజీ సైనికుడు, మాస్ పాలోయింగ్ లీడర్, సర్పంచ్ సాకిరి భూపాల్ పేర్కొన్నారు. బాధితుడి కథనం మేరకు..స్థానిక భాకరాపేట గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సైనికుడు, మాస్ ఫాలోయింగ్ లీడర్, ప్రస్తుత సర్పంచ్ భూపాల్ సైన్యం నుంచి రిటైరయిన తర్వాత తన గ్రామానికి సేవచేయాలని గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ వ్యక్తిగతంగా సహాయం అందించి అనతి కాలంలోనే అందరి ఆదరాభిమానాలు పొందాడు. యువత భూపాల్ వైపు ఆకర్షితులయ్యారు. అంతగా నిలిచారు. మాస్ లీడరుగా ఎదిగారు. నియోజకవర్గ లీడర్ల దృష్టిలో పడ్డారు. అటు తర్వాత పంచాయతీ ఎన్నికలు రావడంతో లీడర్లు, యువత, గ్రామస్తులు వైసిపి తరపున సర్పంచ్‌గా పోటీచేయాలని కోరారు. సర్పంచ్ గా గెలిపించారు. అతి త్వరగా ఎదిగిన నాయకుడుగా, సర్పంచ్‌గా మంచిపేరు తెచ్చుకొని పెద్దిరెడ్డి, రోజా, భూమన, చింతలరాంది నాయకుల మన్ననలు పొందారు. తన ఎదుగుదల ఓర్వలేని కొంతమంది కక్ష పెంచుకున్నారని, కాల క్రమంలో ప్రభుత్వం మారడంతో తనపై భౌతిక దాడులకు దిగారన్నారు. ఇది చాలదని భావించి తనకు చెందిన 270 మామిడి చెట్లు, 220టేకు చెట్లు, 13 టెంకాయ చెట్లు, సోలార్ సిస్ కెమెరాలు ధ్వంసం చేసి రూ.50 లక్షల మేర ఆస్తి నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుల గత కొద్ది రోజుల క్రితం రాతికాసాలు విరిచే శారు. బాధితుడు పేర్కొన్నారు. తనకు ఎవరూ శత్రువులు లేరని గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సేవ చేశానని,సైనికుడిగా పనిచేసిన వారికి సేవ చేయడం తప్ప వేరే ఆలోచన ఏమీ లేదన్నారు. ఈ ధ్వంసం విషయం తెలిసిన వెంటనే వైసిపి మోహిత్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ధ్వంసమైన మామిడి తోటను పరిశీలించారు. భాకరాపేట సిఐ కార్యాలయానికి వెళ్లి బాధ్యులను గుర్తించి అరెస్టు చేసి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. పెద్దిరెడ్డి, రోజా, భూమన, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు ఫోన్ చేసి మాట్లాడారు. పార్టీ అండగా వుంటుందని, భయపడవద్దని, సహనం కోల్పోవద్దని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, అంత మాత్రాన ఇలాంటి వర్గాలకు పాల్పడడం దురదృష్టకరమని, పార్టీ అని చూడకుండా ప్రతి ఇంటికీ తిరిగి సంక్షేమ పథకాలు అందించానని ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని బాధితుడు పేర్కొన్నారు. ఇంత కిరాతకులు ఉన్నా పార్టీ భరోసా మేరకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొంటానని వెన్ను తట్టి పెంచిన ప్రమాదం వుందని వాటిని ధైర్యంగా ఎదుర్కొంటానని తెలిపారు.

వైఎస్సీపీ ఆరోపణలు అవాస్తవం : టీడీపీ

మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: భాకరాపేటలో సర్పంచ్ సాకిరి భూపాల్ నకిలీ పత్రాలతో మిలటరీ పట్టా పొంది పక్కా రైతుల అధీనంలో ఉన్న భూమిని ఆక్రమించారని టిడిపి మండల అధ్యక్షులు ఆరోపించారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షుడు బెల్లంకొండ మురళీ ఆరోపించారు. సుమారు 15 మంది రైతులు సాగుచేసుకుంటున్న భూమిని వైసిపి అధికారంలో ఉండగా సర్పంచ్ ద్వారాలు కబ్జా చేసి మామిడి చెట్లు పెట్టాడన్నారు. ఎవరో చెట్లు తొలగిస్తే టిడిపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు.

ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ వినియోగదారులకు తీపి కబురు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ వినియోగదారులకు పిఎం సోలార్ సూర్య ఘర్ ఉచిత సోలార్ ప్యానల్ పథకం తీపి కబురు వంటిదని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారులు పేర్కొం టున్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్క ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ వినియోగదారుడు 2 కే డబ్ల్యూహ్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానెల్‌ను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో పూర్తి ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. ఇది ఇప్పుడు వారు వాడుకుంటున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి అదనం అని, మీరు వాడుకొని, మిగిలిన యూనిట్లకు డిపార్ట్మెంట్ వారు ఆ రోజు ఉన్న యూనిట్ రేట్ల ఆధారంగా మీ ఖాతాలో డబ్బు జమ చేస్తారని తెలిపారు. ఇది అదనపు ఆదాయం సమకూరుస్తుందన్నారు. ఇందుకోసం చేయవలసిందల్లా మీ కరెంటు సర్వీసు కు సంబంధించిన వివరాలను పిఎం సూర్యఘర్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ లో నమోదు చేయడమే అని తెలిపారు. మిగతా మొత్తం ప్రభుత్వమే పూర్తి సబ్సిడీతో సోలార్ ప్యానల్ ను బిగిస్తుంది. ఈ సదవకాశాన్ని ప్రతి ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకుని అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు నమోదు చేసేందుకు తమ విద్యుత్ సిబ్బంది మీకు సహకరిస్తారని విద్యుత్ శాఖ అధికారి చలపతి తెలిపారు.

మా విన్నపాలపై తీర్మానం చేయండి: విజయ శంకర స్వామి

మాట్లాడుతున్న విజయ శంకర స్వామి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమలలో అన్నమయ్య ఇంటిని తిరిగి నిర్మించాలని ఈ మేరకు అన్నమయ్య కళాక్షేత్రం, జై భారత్ ఫౌండేషన్ చేసిన విన్నపాలను 24వ తేదీ జరిగే టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేయాలని కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో తిరుమలలో మాడవీధుల విస్తరణలో భాగంగా తొలగించిన అన్నమయ్య ఇంటిని, అన్నమయ్య విగ్రహాన్ని, హనుమంతుని విగ్రహాన్ని యథాస్థానంలో ఏర్పాటు చేయడం కోసం నాలుగు రాష్ట్రాల నుండి 11 లక్షల పైగా సంతకాలు సేకరించి ఆ ప్రతులను అప్పటి టీటీడీ బోర్డుకు ఇచ్చామని, ఇదే విషయాన్ని ప్రస్తుత టిటిడి ధర్మకర్తల మండలికి కూడా తెలిపామన్నారు. టిటిడి అనుబంధ ఆలయాలలో నిత్య హరినామ సంకీర్తన భజన లు చేయాలని, భజన బృందాల సేవా ప్రక్రియ ప్రారంభం చాలని, భజన గురువు ల కు టీటీడీ గౌరవ వేతనం ఇవ్వడం టిటిడి బోర్డులో చర్చించి తీర్మానం చాలన్నారు. టిటిడి బోర్డు స్పందించకపోతే ఫిబ్రవరిలో వేలాదిమంది భజన కళాకారులతో కలిసి పరిపాలన భవనం వద్ద నిరవధిక దీక్ష చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కళాక్షేత్రం కార్యదర్శి సంక్రాంతి వెంకట య్య, స్వప్న చంద్రకళ, అనిషా, రజిని, దేవానంద్, నారాయణ పాల్గొన్నారు.

స్వేచ్ఛనిచ్చేది టిడిపి: అన్నా అనిత యాదవ్

మాట్లాడుతున్న అన్నా అనిత యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టిడిపి స్వేచ్ఛ ఇవ్వడం వల్లే ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో నిరసన చేపట్టారని, ఈ విషయాన్ని వైసిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గుర్తుంచుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్ సూచించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ క్యాడర్ ఘనంగా జరుపుకోవడం సమంజసం గానే ఉన్నా వేడుకల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కించపరిచేలా వ్యవహరించారని, మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమానికి లక్షల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఎన్నికలలో 11 సీట్లకు ఎందుకు పరిమితం అయ్యారని ప్రశ్నించారు. పునరాలోచించు కోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా తిరుపతిలో నిర్మాణాత్మకంగా రోడ్లను నిర్మించడం, టిడిఆర్ బాండ్లలో చేసేవాటిని చూపించడం వాస్తవం కాదా?' అని ప్రశ్నించారు. టిడిపి హయాంలోనే అభివృద్ధి జరిగిందని, జగన్ పాలనంతా అవినీతిమయం అని ప్రజలందరికీ తెలుసని, ఇలాంటి విమర్శలు ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శంకర్ యాదవ్, శ్రీరాములు, బాల శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

కార్మికులందరికీ న్యాయం చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి -నాయుడుపేట: గత ఐదు నెలలుగా నాయుడుపేట సెజ్ లోని లాయల్ పరిశ్రమ కారణంగా ఇబ్బందులు పడుతున్న కార్మికులకు కొంతమందికి న్యాయం చేశారని మిగిలిన కార్మికులకూ పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని లేబర్ అధికారులను నాయుడుపేట సిఐటియు నాయకులు ముకుంద కోరారు. నాయుడుపేట మండలం మేనకూరు లో లాయల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ముందస్తు నోటీసు ఇవ్వకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా లాకౌట్ చేస్తున్నప్పుడు కార్మికులకు ఇవ్వాల్సిన చట్టపరమైన పరిహారం చెల్లించకుండా లాకౌట్ చేస్తున్నారని నాయుడుపేట సిఐటియు నాయకుడు ముకుందని జిల్లా సిఐటియు నాయకత్వంలో కార్మికులకు న్యాయం చేయాలని పోరాటాలు చేపట్టి అప్పట్లో కంపెనీ లాకౌట్ చేయకుండా అడ్డుకున్నారు. ఈ పోరాటాలతో లేబర్ అధికారులు స్పందించి కంపెనీ యాజమాన్యంతో మంతనాలు జరిపి కార్మికులకు న్యాయం చేసే దిశగా ప్రయత్నాలు చేశారు. యాజమాన్యం మొండివైఖరి వ్యవహరించడంతో సిఐటియు నాయకులు పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసి తిరుపతి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన సహకారంతో లేబర్ అధికారులు కంపెనీ యాజమాన్యంతో మరింత గట్టిగా మంతనాలు జరపడంతో ఇప్పటివరకు కొంతమంది కార్మికులకు న్యాయం చేయడం జరిగిందని ముకుంద అన్నారు. పూర్తి స్థాయిలో కార్మికులందరికీ న్యాయం చేసేందుకు గాను అధికారులు పూర్తి సహకారం అందించాలని చల్లపరగా తమకు రావాల్సిన పిఎఫ్, గ్రాట్యుటీలు కంపెనీ యాజమాన్యం పూర్తిగా చెల్లించే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుకుంటున్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : క్రీడల్లో రాణిస్తే నిజ జీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తెలిపారు. ఆదివారం పుత్తూరు ఎస్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల కోకో ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడాకారులను క్రీడలలో రెండు నుండి మూడు శాతానికి క్రీడా కోటాను పెంచి క్రీడాకారులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఇచ్చారని తెలిపారు. మన ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి ప్రోత్సాహం ప్రకటించారని తెలిపారు. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చాలని కృత నిశ్చయంతో ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జయరామయ్య మరియు తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, అబ్జర్వర్ ఈశ్వర్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి
- రజక స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు మధు, కరాటి చంద్ర మోహన్

ప్రజాశక్తి - తిరుపతి: రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రజక స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు మధు, కరాటే చంద్రాలు హామీ ఇచ్చారు. ఇటీవలే రజక స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన మధు, కరాటే చంద్రాలను ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం తిరుపతి జిల్లా కమిటీ నేతలు ఆదివారం దుశ్శాలువతోఘనంగా సత్కరించారు. వీరిద్దరి నియామకం పట్ల తమ సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు, సొసైటీల ఏర్పాటు, రుణాల మంజూరు, దోభీఘాట్ లనిర్మాణం, దోభీఘాట్ స్థలాల ఆక్రమణలు, రజకులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై వృత్తిదారుల సంఘం నేతలు డైరెక్టర్ల దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై స్పందించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన రజక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు మధు, కరాటే చంద్రాలు మాట్లాడారు.. త్వరలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తామని, అధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మనపల్లి మునిరత్నం, సీనియర్ నేతలు గండికోట ఈశ్వరయ్య, గండికోట నాగరాజు, కవిలి నాగరాజు, ఎం రాధాకృష్ణ, కరకంబాడి శీను, రమణ, బి నాగరాజు, ఆరూరు చైతన్య, జీవకోన రజక సంఘం అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి బహుమతి

బుచ్చినాయుడు కండ్రిగ: ఆంధ్రప్రదేశ్ మేథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రాజమండ్రిలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వల్లమాల ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పని చేస్తున్న చేమూరు రవికి గణిత బోధనలో బోధనా సామగ్రి తయారీలో ప్రథమ బహుమతి లభించింది. ఇందులో భాగంగా 2 వేలు నగదును తూర్పుగోదావరి జిల్లా ఉపవిద్యాధికారి చేతులు మీదుగా అందుకున్నట్లు తెలిపారు.

పారిశుధ్య పనులు వేగవంతం

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని నడవలూరు గ్రామంలో విష జ్వరాలు నేపథ్యంలో ఆదివారం గ్రామంలో పారిశుధ్య పనులు సర్పంచ్ గణపతి రెడ్డి చేపట్టారు. గ్రామంలోని మురికినీటి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పిచికారి చేయించారు. తాగునీటి వాటర్ ట్యాంక్ లో క్లోరినేషన్ చేయించి, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణపతి రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు. గ్రామంలో విష జ్వరాలు అదుపు కోసం పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అబ్దుల్ కలాం పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పాకాల మండలం దామలచెరువులోని విజయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సుగుణ సైన్స్ అకాడమీ, విభిన్న హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం పురస్కారాలను అందించారు. ఈ మేరకు ఆదివారం గుంటూరులో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి వేడుకల ముగింపు ఉత్సవాల్లో ఈ పురస్కారాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అందుకున్నారు. 14వ రాష్ట్రస్థాయి పురస్కారాల్లో ఉపాధ్యాయిని మాధవికి అబ్దుల్ కలాం విశిష్ట సేవా పురస్కారం, ఆర్. మహాబూబ్బీనిషీ కు అబ్దుల్ కలాం విజ్ఞాన గురు పురస్కార్, ఎస్. జయశ్రీకి అబ్దుల్ కలాం గురు పురస్కార్, విద్యార్థులు హైందవి, జతిన్ సాయి, పున్నశ్రీ, దర్శనకు అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ ప్రతిభా పురస్కారాలు అందుకోవడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ బి. మల్లారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

హెల్త్ సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని స్థానిక పరమేశ్వర మంగళం పంచాయతీ పరిధిలోని కేజీఎస్ హోమియోపతి కళాశాల, వైద్యశాలలో ఆదివారం కళాశాల చైర్మన్ కే కుప్పయ్య శెట్టి, వైస్ చైర్మన్ సరోజా హరినాథ్ మంజుల ఆధ్వర్యంలో హెల్త్ హెల్త్ సైన్స్ ఎగ్జిబిషన్ 500 మంది పాఠశాల విద్యార్థులతో నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ కి విజయవాడ ఎన్టీఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విమల రెడ్డి, రాధాకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై హెల్త్ సైన్స్ ఎగ్జిబిషన్ పర్యవేక్షించారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు ద్వారా తయారుచేసిన చూపించిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ కరుణ, రవి శేఖర్, అడ్వైజర్ హరినాథ్ శెట్టి, విద్యార్థులు, కళాశాల ఇబ్బందులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని పోతుమానుగుంట ఎస్సీ కాలనీలో నిరుపేదలకు లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ వ తేజం ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు, స్వెటర్లు, దుస్తులు పంపిణీ చేశారు. నిరుపేదలను ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షులు సైదమ్మ, పద్మజ, కౌముల్లా ప్రజా ప్రగతి ట్రస్ట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE JUDICIAL FIRST CLASS MAGISTRATE: SATHYAVEDU
E.P.No.2/2024 In O.S.No.84/2023
Between:
V. Kalpana ...Decree Holder/Plaintiff
And
Dudekula Dildhar ... Judgment Debtor/ Defendant
NOTICE TO THE JUDGMENT DEBTOR
To
Dudekula Dildhar Son of late D.Moula Saheb @ Mela Sahel, Muslim, aged about 51 years, Business, residing at BGR Nagar, Pichatur Village and Post, Pichatur Mandal, Tirupati District
Sir,
Please to take notice that the Decree Holder filed Execution Petition for attachment of the surplus sale proceeds which lying in the hands of the Branch Manager, State Bank of India, Pichatur. You are intentionally evade to receive the notice through court process, if you have got any objection you may appear before this Hon'ble Court at 10-30 A.M. on 09-01-2025 either in person or through an advocate and file your objection, if you fail to do so the matter will be decided exparte.
// BY COURT ORDER//
D.SESHACHALAM,
ADVOCATE/NOTARY, PUTTUR
Cell No.944 093 4553